నెమలి కులుకుల కలికి వ్యాలి నను కవ్విస్తున్నదే నడుము సొగసే నను గిల్లికసి పెంచేస్తున్నదే

కొలంబస్ ఎరుగని ఓ దేశంనను రమ్మంటున్నదే కొలిమి నిప్పుల వేసవిలోచలి చంపేస్తున్నదే

రోజా పూలు....ఆ ముళ్ళ చాటులో విరబూసే.. తేనా ముళ్ళు...ఈ లేత పువ్వుల విరిసే...

మల్లీ మల్లీ నిను చూడమంటూ అడిగే గుండె ఇవ్వాళ పొంగేటి ప్రేమగోదారై పొంగే || నెమలి కులుకుల||

పాదం నీపై ఉన్నా మది పంపదు అటు కాస్తైనా నా ప్రేమకు తికమక తగునా ఈ నిమిషానా..

బావుల దరిలో ఉన్నా జడివానలు ముంచేస్తున్నా నిను చూడని ఏ క్షణమైనా ఎండమావేనా

యే...గువ్వా గువ్వా గువ్వా పసి గువ్వా.. యే...నువ్వా నువ్వా నువ్వా ప్రతీ దోవా...

యే నిరంతరం హుషారుగా తోచే ప్రతీ కల నిజాలుగా వీచే అటు ఇటు శిఖారులే చేసే నా మనసే

ఓ..నిను నను ముడేసిన ఆశే పదే పదే వయసునే పిలిచే

ఈవాళ నా ప్రపంచమే మార్చే నీ వరసే || నెమలి కులుకుల||

కాలికి మువ్వల గొలుసు ఆ స్వరములు నేలకు తెలుసు ఆ సడి విని వర్ణించేయనా నీ ప్రతి సొగసు

జాబిలి నింగిని విడిచే హరివిల్లులు నాతో నడిచే నువ్వు నా జతలో నిలుచుంటే అవి నాకలుసే....

హే పువ్వా పువ్వా పువ్వా సిగ పువ్వా హే ముువ్వా పువ్వా పువ్వా సిరి మువ్వా

హే అందని సముద్రమే నేను తపించని తనువిక చేదు తపించిన క్షణమిక రాదు రా రారాదు...

సరేనని వరించని పొద్దు సుఖాలతో విధించకే హద్దు

ప్రతీ క్షణం పంచేసుకో నాతో ఈ ముద్దు... || నెమలి కులుకుల||

రోజా పూలు....ఆ ముళ్ళ చాటులో విరబూసే.. తేనా ముళ్ళు...ఈ లేత పువ్వుల విరిసే...

మల్లీ...మల్లీ....నిను చూడమంటూ అడిగే... గుండె ఇవ్వాళ పొంగేటి ప్రేమగోదారై పొంగే

www.teluglyrics.org